प्रेस प्रकाशनी ပြస్ రిలీస్

भारतीय रिज़र्व बैंक
భారతీయ రిజర్వ్ బ్యాంక్

वेबसाइट : www.rbi.org.in/hindi
వెబ్‌సైట్ : www.rbi.org.in
ई-मेल/ ఇమెయిల్ : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
ఆశయవినిమయ వకుప్, కేంద్ర కార్యాలయం, షాహిద్ భగత్ సింగ్ మార్గ్, ఫోర్ట్, ముంబై- 400 001 फोन/ఫోన్ : 022 - 2266 0502

**తేది : 15/07/2024**

## శివగంగై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, శివగంగై, తమిళనాడు పై భారతీయ రిజర్వు బ్యాంకు ఆర్థిక జరిమానా ( పెనాల్టీ ) విధింపు

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు సంబంధించి, " ఫ్రాడ్స్ –వర్గీకరణ, నివేదికల సమర్పణ మరియు పర్యవేక్షణ" ల పై జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) ఇచ్చిన నిర్దేశిత ఆదేశాలను ఉల్లంఘించినందులకుగాను శివగంగై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, శివగంగై, తమిళనాడు పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేదీ 3 జులై 2024 ద్వారా రు.25,000 (అక్షరాల ఇరవై అయిదు వేల రూపాయలు మాత్రమే) ఆర్థిక జరిమానా విధించడమైనది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)( ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది.ఈ బ్యాంకులో 31 మార్చి 2023 ఆర్థిక స్థితి ఆధారంగా నాబార్డ్ చట్టబద్ధ తనిఖీ నిర్వహించారు. ఆ తనిఖీ లో ఈ బ్యాంకు, నాబార్డ్ వారు ఇచ్చిన విధి విధానాలను/ఆదేశాలను ఉల్లంఘించారని గమనించి, తత్సంబంధిత పత్రములను పరిశీలించి, నాబార్డ్ ఆదేశాలను పాటించనందులకు గాను ఈ బ్యాంకుపై జరిమానా ఎందుకు విధించకూడదో వివరణ ఇవ్వవలసినదిగా నోటీసు ఇవ్వడమైనది. ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట సదరు బ్యాంకు,ఫ్రాడ్స్ వివరములను నాబార్డ్ కి తెలియపరచుటలో ఆలస్యము జరిగినదని ధృవీకరించుకుని, భారతీయ రిజర్వు బ్యాంకు ఈ ఆర్థిక జరిమానా విధించడమైనది.ఈ చర్య భారతీయ రిజర్వు బ్యాంకు నియంత్రణ అనుపాలనల లోపాలపై ఆధారపడి తీసుకున్నదే తప్ప, బ్యాంక్ తన వినియోగదారులతో కుదుర్చుకున్న ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం యొక్క చెల్లుబాటుపై వ్యక్తీకరించే అభిప్రాయంగా అన్వయించుకోరాదు. మరియు, ఈ ఆర్థిక జరిమానా విధించడం వలన ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పై భారతీయ రిజర్వు బ్యాంకు తీసుకునే ఏ ఇతర చర్య పై ప్రతికూల ప్రభావం చూపదు.

**పునీత్ పంచోలీ**

**చీఫ్ జనరల్ మేనేజర్**

**పత్రికా ప్రకటన 2024 -2025 /703**